## 78. సూరహ్ అన్-నబా'

سُوْرَةُ النَّبَا

అన్ నబా': The Great News, The Tiding, వార్త, సమాచారం. ఈ పేరు రెండవ ఆయత్‌లో నుండి తీసుకోబడింది. ఇది చివరి మక్కా కాలపు సూరహ్. ఇది పునరుత్థానం మరియు అంతిమ తీర్పులను గురించి తెలుపుతోంది. ఇందులో **40** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

**1.** (*) ఏ విషయాన్ని గురించి వారు (ఒకరినొకరు) ప్రశ్నించుకుంటున్నారు?[1]

عَمَّ يَتَسَآءَلُوْنَ ﴿١﴾

**2.** ఆ మహా వార్తను గురించేనా?

عَنِ النَّبَاِ الْعَظِيْمِ ﴿٢﴾

**3.** దేనిని గురించైతే వారు భేదాభిప్రాయాలను కలిగి ఉన్నారో!

الَّذِيْ هُمْ فِيْهِ مُخْتَلِفُوْنَ ﴿٣﴾

**4.** అది కాదు! వారు త్వరలోనే దానిని తెలుసుకోగలరు.

كَلَّا سَيَعْلَمُوْنَ ﴿٤﴾

**5.** ఎంత మాత్రము కాదు! వారు త్వరలోనే దానిని తెలుసుకోగలరు.

ثُمَّ كَلَّا سَيَعْلَمُوْنَ ﴿٥﴾

**6.** ఏమీ? మేము భూమిని పరుపుగా చేయలేదా?

اَلَمْ نَجْعَلِ الْاَرْضَ مِهٰدًا ﴿٦﴾

**7.** మరియు పర్వతాలను మేకులుగా?[2]

وَّالْجِبَالَ اَوْتَادًا ﴿٧﴾

**8.** మరియు మేము మిమ్మల్ని (స్త్రీ-పురుషుల) జంటలుగా సృష్టించాము.[3]

وَّخَلَقْنٰكُمْ اَزْوَاجًا ﴿٨﴾

---

**1.** దైవప్రవక్త('స'అస)పై అవతరింపజేయబడిన ఖుర్ఆన్‌ను మరియు అతనిని ప్రవక్తగా అల్లాహ్ (సు.తా.) ఎన్నుకున్న విషయాన్ని నమ్మలేక సత్యతిరస్కారులు ఒకరితో నొకరు ఈ విధంగా ప్రశ్నించుకున్నారు: ''ఏమీ? పునరుత్థానం నిజమేనా? ఇతడు వాస్తవంగానే ప్రవక్తనా?'' మొదలైనవి. దానికి అల్లాహ్ (సు.తా.) స్వయంగా జవాబిచ్చాడు.

**2.** చూడండి, 16:15.

**3.** మానవులలో, జంతువులలో మరియు ఇతర ప్రాణంలేని వస్తువులలో కూడా జంటలున్నాయి. ఉదా: రాత్రిం-బవళ్ళు, సూర్య-చంద్రులు, ఆకాశం-భూమి, నలుపు-తెలుపు మొదలైనవి. ఇంకా చూడండి, 36:36.

**9**. మరియు మేము నిద్రను, మీకు విశ్రాంతి నిచ్చేదిగా చేశాము.

وَّجَعَلۡنَا نَوۡمَكُمۡ سُبَاتًا ۙ﴿٩﴾

**10**. మరియు రాత్రిని ఆచ్ఛాదంగా చేశాము.

وَّجَعَلۡنَا الَّيۡلَ لِبَاسًا ۙ﴿١٠﴾

**11**. మరియు పగటిని జీవనోపాధి సమయంగా చేశాము.

وَّجَعَلۡنَا النَّهَارَ مَعَاشًا ۪﴿١١﴾

**12**. మరియు మేము మీపైన పటిష్ఠమైన ఏడు (ఆకాశాలను) నిర్మించాము.

وَبَنَيۡنَا فَوۡقَكُمۡ سَبۡعًا شِدَادًا ۙ﴿١٢﴾

**13**. మరియు (అందులో) ప్రకాశించే దీపాన్ని (సూర్యుణ్ణి) ఉంచాము.

وَّجَعَلۡنَا سِرَاجًا وَّهَّاجًا ۙ﴿١٣﴾

**14**. మరియు మేఘాలనుండి ధారాపాతంగా వర్షాన్ని కురిపించాము.[1]

وَّاَنۡزَلۡنَا مِنَ الۡمُعۡصِرٰتِ مَآءً ثَجَّاجًا ۙ﴿١٤﴾

**15**. దానితో మేము ధాన్యం మరియు పచ్చికను (చెట్లుచేమలను) పెరిగించటానికి!

لِّنُخۡرِجَ بِهٖ حَبًّا وَّنَبَاتًا ۙ﴿١٥﴾

**16**. మరియు దట్టమైన తోటలను.

وَّجَنّٰتٍ اَلۡفَافًا ؕ﴿١٦﴾

**17**. నిశ్చయంగా, తీర్పుదినం ఒక నిర్ణీత సమయం.[2]

اِنَّ يَوۡمَ الۡفَصۡلِ كَانَ مِيۡقَاتًا ۙ﴿١٧﴾

**18**. ఆ రోజు బాకా ఊద బడినప్పుడు! అప్పుడు మీరంతా గుంపులు గుంపులుగా లేచివస్తారు.

يَّوۡمَ يُنۡفَخُ فِى الصُّوۡرِ فَتَاۡتُوۡنَ اَفۡوَاجًا ۙ﴿١٨﴾

**19**. మరియు ఆకాశం తెరువబడుతుంది, అందులో ద్వారాలు ఏర్పడుతాయి;

وَّفُتِحَتِ السَّمَآءُ فَكَانَتۡ اَبۡوَابًا ۙ﴿١٩﴾

**20**. మరియు పర్వతాలు ఎండమావులుగా అదృశ్యమైపోతాయి.[3]

وَّسُيِّرَتِ الۡجِبَالُ فَكَانَتۡ سَرَابًا ؕ﴿٢٠﴾

**21**. నిశ్చయంగా, నరకం ఒక మాటు;

اِنَّ جَهَنَّمَ كَانَتۡ مِرۡصَادًا ۙ﴿٢١﴾

**22**. ధిక్కారుల గమ్యస్థానం;

لِّلطّٰغِيۡنَ مَاٰبًا ۙ﴿٢٢﴾

---

**1**. *ము'అ'సిరాత్:* నీటితో నిండి ఉండి ఇంకా కురవని మేఘాలు.

**2**. చూడండి, 77:13.

**3**. చూడండి, 69:14, 14:48, 101:5, 70:9, 56:6, 20:105, మొదలైనవి.

**23.** అందులో వారు యుగాలతరబడి ఉంటారు.[1]

لّٰبِثِيْنَ فِيْهَآ اَحْقَابًا ۚ﴿٢٣﴾

**24.** అందులో వారు ఎలాంటి చల్లదనాన్ని గానీ మరియు (చల్లని) పానీయాన్ని గానీ చవిచూడరు.

لَا يَذُوْقُوْنَ فِيْهَا بَرْدًا وَّلَا شَرَابًا ﴿٢٤﴾

**25.** సలసల కాగే నీరు మరియు చీములాంటి మురికి (పానీయం) తప్ప![2]

اِلَّا حَمِيْمًا وَّغَسَّاقًا ﴿٢٥﴾

**26.** (వారి కర్మలకు) తగిన పూర్తి ప్రతిఫలంగా!

جَزَآءً وِّفَاقًا ﴿٢٦﴾

**27.** వాస్తవానికి వారు లెక్క తీసుకోబడుతుందని ఆశించలేదు.

اِنَّهُمْ كَانُوْا لَا يَرْجُوْنَ حِسَابًا ﴿٢٧﴾

**28.** పైగా వారు మా సూచన(ఆయాత్)లను అసత్యాలని తిరస్కరించారు.

وَّكَذَّبُوْا بِاٰيٰتِنَا كِذَّابًا ﴿٢٨﴾

**29.** మరియు మేము (వారు చేసిన) ప్రతి దానిని ఒక పుస్తకంలో వ్రాసిపెట్టాము.[3]

وَكُلَّ شَيْءٍ اَحْصَيْنٰهُ كِتٰبًا ﴿٢٩﴾

**30.** కావున మీరు (మీ కర్మల ఫలితాన్ని) చవిచూడండి. ఎందుకంటే, మేము మీకు శిక్షతప్ప మరేమీ అధికం చేయము.[4]

فَذُوْقُوْا فَلَنْ نَّزِيْدَكُمْ اِلَّا عَذَابًا ﴿٣٠﴾

**31.** నిశ్చయంగా, దైవభీతి గలవారికి సాఫల్యం (స్వర్గం) ఉంది;

اِنَّ لِلْمُتَّقِيْنَ مَفَازًا ﴿٣١﴾

**32.** ఉద్యానవనాలూ, ద్రాక్షతోటలూ!

حَدَآئِقَ وَاَعْنَابًا ﴿٣٢﴾

**33.** మరియు ఈడూజోడూగల (యవ్వన) సుందర కన్యలు;

وَّكَوَاعِبَ اَتْرَابًا ﴿٣٣﴾

**34.** మరియు నిండిపొర్లే (మధు) పాత్ర.

وَّكَاْسًا دِهَاقًا ﴿٣٤﴾

---

**1**. చూడండి, 6:128 మరియు 11:107.

**2**. చూడండి, 38:57-58.

**3**. చూడండి, 36:12.

**4**. చూడండి, 4:56, 17:97.

**35**. అందులో (స్వర్గంలో) వారు ఏలాంటి వ్యర్థపు మాటలు గానీ, అసత్యాలు గానీ వినరు.

لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا وَلَا كِذَّابًا ﴿٣٥﴾

**36**. (ఇదంతా) నీ ప్రభువు తరఫునుండి లభించే ప్రతిఫలం, చాలినంత బహుమానం.

جَزَاءً مِّن رَّبِّكَ عَطَاءً حِسَابًا ﴿٣٦﴾

**37**. భూమ్యాకాశాలు మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికీ ప్రభువైన అనంత కరుణామయుని (బహుమానం), ఆయన ముందు మాట్లాడే సాహసం ఎవ్వరికీ లేదు.

رَّبِّ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا الرَّحْمَٰنِ لَا يَمْلِكُونَ مِنْهُ خِطَابًا ﴿٣٧﴾

**38**. ఏ రోజునయితే ఆత్మ (జిబ్రీల్)[1] మరియు దేవదూతలు వరుసలలో నిలిచిఉంటారో! అప్పుడు ఆ అనంత కరుణామయుడు అనుమతించిన వాడు తప్ప, మరెవ్వరూ మాట్లాడలేరు; ఒకవేళ ఎవడైనా మాట్లాడినా అతడు సరైన మాటే మాట్లాడుతాడు.[2]

يَوْمَ يَقُومُ الرُّوحُ وَالْمَلَائِكَةُ صَفًّا لَّا يَتَكَلَّمُونَ إِلَّا مَنْ أَذِنَ لَهُ الرَّحْمَٰنُ وَقَالَ صَوَابًا ﴿٣٨﴾

**39**. అదే అంతిమ సత్యదినం. కావున ఇష్టమున్నవాడు, తన ప్రభువు వైపునకు చేరే మార్గాన్ని అవలంబించాలి![3]

ذَٰلِكَ الْيَوْمُ الْحَقُّ فَمَن شَاءَ اتَّخَذَ إِلَىٰ رَبِّهِ مَآبًا ﴿٣٩﴾

**40**. నిశ్చయంగా, మేము అతి సమీపంలో ఉన్న శిక్షను గురించి మిమ్మల్ని హెచ్చరించాము. ఆ రోజు ప్రతి మనిషి తన చేజేతులా చేసుకొని ముందు పంపుకున్నదంతా ప్రత్యక్షంగా చూసుకుంటాడు.[4] మరియు సత్యతిరస్కారి: "అయ్యో, నా పాడుగాను! నేను మట్టినయి ఉంటే ఎంత బాగుండేది!"[5] అని వాపోతాడు.

إِنَّا أَنذَرْنَاكُمْ عَذَابًا قَرِيبًا يَوْمَ يَنظُرُ الْمَرْءُ مَا قَدَّمَتْ يَدَاهُ وَيَقُولُ الْكَافِرُ يَا لَيْتَنِي كُنتُ تُرَابًا ﴿٤٠﴾

---

**1**. చూడండి, 16:2 మరియు 97:4.

**2**. అల్లాహ్ (సు.తా.) దైవదూతలకు మరియు దైవప్రవక్తలకు ('అలైహిమ్ స.) మాట్లాడే అనుమతి నిస్తాడు. వారు కేవలం సత్యమే పలుకుతారు. చూడండి, 10:3.

**3**. చూడండి, 69:1.

**4**. చూడండి, 18:49 మరియు 75:13.

**5**. చూడండి, 69:27.